
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన **అంకుశం**


సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 44 | గురువారం 26 ఫిబ్రవరి 2026 | పేజీలు : 4 | వెల : 3/-




# రూల్స్‌కు విరుద్ధంగా వసూళ్ల పర్వం

- రిజిస్ట్రేషన్లకు కొత్త విధానం వచ్చినా ఏజెంట్లదే రాజ్యం!
- రిజిస్ట్రేషన్లలో దస్తావేజు లేఖరుల ప్రమేయం తగ్గించేలా ఓటీపీ విధానం
- కొనుగోలు దారుడే ప్రక్రియ పూర్తి చేసుకునేలా తెచ్చిన ప్రభుత్వం
- ప్రభుత్వ రుసుముల కంటే అదనంగా బాధుతున్న దస్తావేజు లేఖరు, ఏజెంట్లు
- ఆచరణ లోపాలతో ప్రజలకు తప్పని తిప్పలు



**హైదరాబాద్**

రిజిస్ట్రేషన్ శాఖలో డాక్యుమెంట్ రైటర్ల ప్రమేయం తగ్గించి, కొనుగోలు దారుడే ప్రక్రియ పూర్తి చేసుకునేలా సర్కార్ వన్ టైమ్ పాస్‌వర్డ్ విధానం అమల్లోకి తెచ్చింది. కానీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కొత్త విధానంపై అవగాహన కల్పిస్తూ, సలహాలిచ్చేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నా అమలుకు నోచుకోవట్లేదు. దీంతో కొనుగోలుదారులకు వచ్చిన ఓటీపీని దస్తావేజు లేఖరులకు చెప్పి వారి ద్వారానే రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు సర్కార్ ఓ అడుగు - మిగతా3లో

# నదుల అనుసంధానంతో నీటి సమస్యలు తగ్గుతాయి

- సాగునీటి రంగంపై శాసనసభలో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- పోలవరం-నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని గోదావరి నుంచి వృథాగా సముద్రంలోకి వెళ్లే వరద జలాలను తరలిస్తామని వెల్లడి
- "పోలవరం అతిపెద్ద ప్రాజెక్టు ఎమ్మెల్యేలందరూ ఒకసారి చూసి రావాలి
- పోలవరం వంటి పెద్ద ప్రాజెక్టు దేశంలో మరొకటి నిర్మించే అవకాశం లేదు
- ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలని మా ప్రభుత్వ లక్ష్యం
- ప్రతి ఇంటికి నాణ్యమైన తాగునీరు అందించేలా చర్యలు



**అమరావతి**

గంగా–కావేరి అనుసంధానం కావాలనేది నా ప్రగాఢ ఆకాంక్ష అని సీఎం చంద్రబాబు చెప్పారు. గోదావరికి అఖండ హారతి, కృష్ణాకు పవిత్ర హారతి ఇచ్చామని గుర్తు చేస్తూ నదులను పూజించడం సంప్రదాయంగా పెట్టుకున్నామని తెలిపారు. సాగునీటి రంగంపై సీఎం చంద్రబాబు శాసనసభలో మాట్లాడుతూ ఏ పనైనా చిన్న ఆలోచనతోనే మొదలవుతుందని గంగా–కావేరి అనుసంధానం సాధ్యాసాధ్యాలపై ఆనాడే చర్చలు జరిగాయని తెలిపారు. నదుల అనుసంధానం చేసి తెలుగుతల్లికి జలహారతి ఇచ్చే బాధ్యత మాది అని అన్నారు. నదుల అనుసంధానం వల్ల నీటి సమస్యలు తగ్గుతాయని - మిగతా3లో



# పది విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక

- ఉత్తమ ఫలితాలు వస్తాయంటున్న ఉపాధ్యాయులు
- పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమౌతున్న విద్యార్థులు
- 100 రోజుల యాక్షన్ ప్లాన్ సత్ఫలితాలను ఇస్తోందని చెబుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు
- ఆహారనియమాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచన

**అమరావతి**

రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలకు ఇంకా కొన్ని రోజులే సమయం ఉండటంతో మంచి మార్కులు సాధించేందుకు విద్యార్థులు కృషి చేస్తున్నారు. ప్రణాళికాబద్ధంగా చదువుతున్నారు. పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. - మిగతా3లో

# జగన్ చేతకానితనం వల్లే సీమ లిఫ్ట్ ఆగింది

- టీడీపీ మంత్రుల ధ్వజం
- రాయలసీమ ఎత్తిపోతల పథకంపై శాసనమండలిలో తీవ్ర వాగ్వాదం
- వైసీపీ హయాంలోనే పనులు ఆగిపోయాయని మంత్రులు నిమ్మల, పయ్యావుల వెల్లడి
- సీమకు ఐదేళ్లలో జగన్ చేసిందేమీ లేదని, ఆయనో రాయలసీమ ద్రోహి అని విమర్శ
- తమ ప్రభుత్వ హయాంలో సీమ ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించామన్న మంత్రులు
- ఎన్జీటీ ఆదేశాలను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని తీవ్ర ఆరోపణలు



**అమరావతి**

శాసనమండలిలో రాయలసీమ ఎత్తిపోతల పథకం (రాయలసీమ లిఫ్ట్) అంశంపై అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే నిలిచిపోయిన ఈ ప్రాజెక్టుపై ఇప్పుడు తమను ప్రశ్నించడం ఏంటని కూటమి ప్రభుత్వ మంత్రులు వైసీపీ సభ్యులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నాలుగేళ్ల పాటు ఆగిపోయిన పనులకు సమాధానం చెప్పకుండా, ఇప్పుడు ప్రభుత్వంపై బురద చల్లడమేంటని నిలదీశారు. ఈ సందర్భంగా మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైసీపీ తీరును తీవ్రంగా ఎండగట్టారు. "రాయలసీమ లిఫ్ట్ పనులు 2020లోనే జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాలతో ఆగిపోయాయి. ఈ విషయాన్ని నాటి - మిగతా3లో



## ఎన్‌సీఈఆర్‌టీ వివాదం- బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాం

- కేంద్ర విద్యాశాఖ మంత్రి
- న్యాయవ్యవస్థను అగౌరవపరిచే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- ఆర్ఎస్ఎస్ పాత్రపై విచారణ చేయాలని కాంగ్రెస్ డిమాండ్

# లెజిస్టేటివ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ జరగాలి

- ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ - 2026 కి ముఖ్యఅతిథిగా హాజరు
- లెజిస్లేటివ్ సౌత్ ఇండియా ప్రీమియర్ లీగ్ కు స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆలోచన
- వైజాగ్ స్టేడియంలో ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహిస్తామన్న ఎంపీ కేశినేని శివనాథ్



**అంకుశం ప్రతినిధివిజయవాడ : ఫిబ్రవరి 26**

సౌత్ ఇండియన్ లెజిస్లేటివ్ కౌన్సిల్, అసెంబ్లీ ఎమ్మెల్యేలతో క్రికెట్ పోటీలు నిర్వహించాలనే స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆలోచనను ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశంసించారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆలోచన రాబోయే కాలంలో లెజిస్టేటివ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ కు పునాది కావాలని ఆకాంక్షించారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న ఏపీ స్టేట్ లేజిస్టేటివ్ స్పోర్ట్స్ మీట్ –2026 కి ఎంపీ కేశినేని శివనాథ్ గురువారం హాజరై క్రీడలు ఆడుతున్న ప్రజాప్రతినిధులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ - మిగతా2లో



# నదుల అనుసంధానంతో నీటి సమస్యలు తగ్గుతాయి

-మొదటిపేజీ తరువాయి

సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టులన్నీ ఎన్డీయే లేదా టీడీపీ హయాంలోనే జరిగాయని ఇంకా పట్టిసీమ నుంచి 100 టీఎంసీలు కృష్ణాకు తీసుకొచ్చామని వెల్లడించారు. వెలిగొండ ప్రాజెక్టుకు తానే శంకుస్థాపన చేశా, తానే పూర్తి చేస్తున్నానని స్పష్టం చేశారు. ధవళేశ్వరం వద్ద బ్యారేజీ నిర్మాణం వల్ల కాటన్ దొరను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటున్నారని గోదావరి జిల్లాల్లో కాటన్ దొర విగ్రహాలు పెట్టి పూజిస్తున్నారని సీఎం చంద్రబాబు అన్నారు.

"పోలవరం అతిపెద్ద ప్రాజెక్టు ఎమ్మెల్యేలందరూ ఒకసారి చూసి రావాలి. పోలవరం వంటి పెద్ద ప్రాజెక్టు దేశంలో మరొకటి నిర్మించే అవకాశం లేదు. పుష్కరాల కంటే ముందు పోలవరాన్ని పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. అన్ని రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయంటే ప్రభుత్వ దూరదృష్టి. ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలని మా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి ఇంటికి నాణ్యమైన తాగునీరు అందించేలా చర్యలు.'

కాళేశ్వరంకు మేం అభ్యంతరం చెప్పలేదు: పోలవరం–నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని గోదావరి నుంచి వృథాగా సముద్రంలోకి వెళ్లే వరద జలాలను తరలిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. గోదావరిపై ఎగువ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని అందుకు మేం అభ్యంతరం చెప్పలేదని తెలిపారు. ఆ ప్రాజెక్టు వల్ల తెలుగు రాష్ట్రాలకు లాభమని చెప్పారు. పోలవరం డయాఫ్రంవాల్ కొట్టుకుపోతే గుర్తించలేని పరిస్థితి గత పాలకులదని విమర్శించారు. చేయని నేరానికి నన్ను గత పాలకులు 53 రోజులు పాటు జైల్లో పెట్టారని రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరు ఇవ్వాలన్న లక్ష్యంతోనే పని చేస్తున్నానని సీఎం తెలిపారు.

కావేరిపై 2 రాష్ట్రాలు ఎలా కొట్లాడుకుంటున్నాయో చూశామని నీరు పుష్కలంగా ఉంటే ఎలాంటి సమస్యలు రావని సీఎం చంద్రబాబు అన్నారు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యలను తీసుకొస్తున్నారని మండిపడ్డారు. ఏపీకి ఉండే వాటర్ సెక్యూరిటీ దక్షిణ భారత్‌లో మరే రాష్ట్రానికీ లేదని భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని అందరికీ పిలుపునిస్తున్నానని వివరించారు. సాగునీరు, పరిశ్రమలకు నీరు, ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తే లక్ష్యం సాధించినట్లేనని అన్నారు. తెలుగుతల్లికి జలహారతి ఇచ్చేలా ప్రతి ఎకరాకు నీరివ్వాలని సంకల్పంతో ఉన్నామని అలానే రాష్ట్రంలో ప్రాజెక్టుల పూర్తికి బ్లూప్రింట్ సిద్ధం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

చట్ట సవరణ బిల్లులకు ఆమోదం: హరిత ఇంధన కంపెనీలకు అసైన్డ్ భూములు లీజుకు ఇచ్చేందుకు వెసులుబాటు కల్పించే చట్ట సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టగా ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పార్థసారథి బలపరిచారు. కర్బన ఉద్గారాలు సున్నాకు తీసుకొచ్చే లక్ష్యంతో హరిత ఇంధన సంస్థలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అనగాని తెలిపారు. రాష్ట్రంలో 10,000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటవుతున్నట్లు వెల్లడించారు. తద్వారా 7 లక్షల 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు.

గ్రామ, వార్డు సచివాలయాలను స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డులుగా మారుస్తూ చట్ట సవరణకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదం తెలిపింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఈ బిల్లు ప్రవేశపెట్టగా ఎమ్మెల్యేలు గణబాబు, కాల్వ శ్రీనివాసులు బలపరిచారు. బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయాల విధులపై స్పష్టత లేదన్నారు. కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ 2047తో పని చేస్తోందని అందుకు తగ్గట్లుగా సచివాలయాల విధుల్లో మార్పులు చేశామన్నారు. ఈ క్రమంలోనే స్వర్ణగ్రామం, స్వర్ణ వార్డులుగా పేర్లు మారుస్తూ చట్టసవరణ చేస్తున్నట్లు వివరించారు. స్వర్ణగ్రామ, స్వర్ణ వార్డుల సిబ్బందికి పదోన్నతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. స్వర్ణగ్రామాలు, స్వర్ణ వార్డుల పర్యవేక్షణకు ప్రతి జిల్లాలో జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారిని గవర్నింగ్ బాడీగా నియమించినట్లు చెప్పారు.

**జీరో అవర్లో సమస్యలపై మాట్లాడిన నేతలు**

అసెంబ్లీ జీరో అవర్లో మాట్లాడిన మాట్లాడిన ఎమ్మెల్యేలు నియోజకవర్గాల పరిధిలో ఉన్న సమస్యలు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలను ప్రస్తావించారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలో ట్రాఫిక్ పెరిగినందున ప్రస్తుత ఫ్లైఓవర్ సరిపోవటం లేదని రెండో ఫ్లైఓవర్ నిర్మించాలని కోరారు. చీరాల ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ మొంథా తుపాన్ కారణంగా చీరాల ప్రాంతంలో రోడ్లకు గుంతలు పడ్డాయన్నారు. రూ.8.40 కోట్ల పనులకు ప్రతిపాదనలు పంపించామని త్వరగా నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ మాట్లాడుతూ ఒంగోలు-కత్తిపూడు హైవే 1సిమెంట్ రోడ్డు కావటంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. నో హెల్మెట్–నో ఫ్యూయల్ విధానం తెచ్చి హెల్మెట్ లేని వారికి పెట్రోల్ కొట్టకుండా చట్టం చేయాలన్నారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతిలో టీటీడీ భవనాలకు పన్ను చెల్లించటం లేదన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునిత మాట్లాడుతూ హంద్రీనీవా ప్రధాన కాలువకు పిల్ల కాలువలు నిర్మించటం ద్వారా రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల పరిధిలో సాగు, తాగునీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖలో రహదారులు చిన్నగా ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని విశాఖ నార్త్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ప్రతిష్ఠాత్మక సంస్థలు విశాఖలో కంపెనీలు ఏర్పాటు చేస్తున్నందున మెట్రో నిర్మాణం, ఫ్లైవర్లు రహదారుల విస్తరణ చేపట్టాలని కోరారు.

**ఫిష్షింగ్ హార్బర్ల నిర్మాణానికి చర్యలు:**

మత్స్యకారులకు ఉపాధి పెంచే ఫిష్షింగ్ హార్బర్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి బీసీ జనార్ధనరెడ్డి తెలిపారు. పిష్షింగ్ హార్బర్ల నిర్మాణంపై ఎమ్మెల్యేలు నడికుడితి ఈశ్వరరావు, లోకం మాధవి అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ఎచ్చర్ల నియోజకవర్గంలోని బుడగట్లపాలెం ఫిష్షింగ్ హార్బర్ పనులకు రూ.441 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. దీనికి సాస్కి నిధులు వినియోగిస్తామని చెప్పారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో చింతపల్లి జెట్టీ నిర్మించేందుకు ప్రతిపాదనలున్నాయని ప్రస్తుతానికి అక్కడ ఫిష్ ల్యాండింగ్ సెంటర్ మంజూరు చేసి టెండర్లు పిలిచామన్నారు.

రాయితీలు, ప్రోత్సాహకాలు అందించటం ద్వారా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు తోడ్పాటు అందిస్తున్నట్లు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. కూటమి అధికారంలోకి వచ్చాక 751 ఎకరాలు ఎస్సీ, ఎస్టీలు ఏర్పాటు చేసే పరిశ్రమలకు కేటాయించామని డీపీఆర్ ప్రకారం రూ.1274 కోట్లు పెట్టుబడులు పెడుతున్నారని వివరించారు. ఎస్సీ ఎస్టీలకు రూ.37 కోట్లు రిబేటు ఇచ్చామని ఎలాంటి పెనాల్టీ లేకుండా కాలపరిమితి పెంచామని తెలిపారు. రూ.100 కోట్లు కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి 5000 ఎంఎస్ఎంఈలకు సహకరించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

**15 రకాల రక్షణ ఫీచర్లతో పాస్ పుస్తకాలు**

భూముల రీసర్వే ద్వారా రాజముద్రతో పాటు 15 రకాల రక్షణ ఫీచర్లతో పాస్ పుస్తకాలు అందిస్తున్నట్లు రెవిన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. భూముల రీసర్వేపై ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. జగన్ ప్రచారయావ, భూమిని కాజేసే ఆలోచనలతో గతంలో భూసర్వేలో సమస్యలు వచ్చాయన్నారు. రాళ్లు పాతడానికి రూ.700 కోట్లు ఖర్చు చేసిన జగన్ రీసర్వేపై సరైన దృష్టి పెట్టలేదని ఆరోపించారు. కూటమి వచ్చాక రీసర్వేపై గ్రామ సభలు, రెవెన్యూ సదస్సులు పెట్టామని, సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని వివరించారు. రీసర్వే 2.0లో బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా రికార్డులను ట్యాంపరింగ్ కాకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటి వరకూ 7,926 గ్రామాల్లో రీసర్వే పూర్తయ్యిందని 4,236 గ్రామాల్లో రీసర్వే జరుగుతోందని చెప్పారు. వైఎస్సార్సీపీ హయాంలో అనర్హులకు ఎక్కడైనా ఇంటి స్థలాలిస్తే వాటిని రద్దు చేస్తామని గృహ నిర్మాణశాఖ మంత్రి పార్థసారథి తెలిపారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. అప్పట్లో కొన్నిచోట్ల పట్టాలు ఇచ్చి స్థలాలు ఇవ్వలేదని తెలిపారు. వారిలో అర్హులను గుర్తించే ప్రక్రియ జరుగుతోందని పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు భూమి ఇస్తామని చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో కేంద్రం నిబంధనలు మార్చిందని దీంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల కోసం ఇచ్చే నిధుల్లో తేడా జరిగిందన్నారు.

# ఏపీలో కొత్త సోలార్ పార్కు

**అనంతపురం :** ఏపీలో కొత్త సోలార్ పార్కు ఏర్పాటు కానుంది, శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలంలో సోలార్ పవర్ పార్కు ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.1200 కోట్లతో 200 మెగావాట్ల సోలార్ పార్కు ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చింది. యశస్య పవర్ ఎల్ఎల్పీ ఈ సోలార్ పవర్ పార్కు ఏర్పాటు చేయనుంది. పరిగి మండలం బీచుగానిపల్లితో పాటుగా ఆ సమీప గ్రామాలలో ఈ సోలార్ పార్కు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో సోలార్ పార్క్ ఏర్పాటు కానుంది. శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలంలో 200 మెగావాట్ల సోలార్ పవర్ పార్కు ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.1200 కోట్లతో యశస్వ పవర్ ఎల్ఎల్పీ ఈ సోలార్ పార్కును అభివృద్ధి చేయనుంది. ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ లక్ష్యాల సాధన దిశగా ఈ సోలార్ పార్కు ఉపయోగపడనుంది. అలాగే పలువురికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు తెలిపారు. మరోవైపు యశస్వ పవర్ ఎల్ఎల్పీ సంస్థ.. క్లీన్ మ్యాక్స్ ఎన్విరో ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనుబంధ సంస్థ. శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలంలోని బీచిగానిపల్లి , ఆ చుట్టుపక్కల గ్రామాల్లో ఈ సోలార్ పార్క్ ఏర్పాటు కోసం ప్రణాళికలు రచిస్తున్నారు.మరోవైపు ఏటా 445 మిలియన్ యూనిట్ల క్లీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంతో ఈ సోలార్ పార్కు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఈ ప్రాజెక్టు ద్వారా 690 మందికి ప్రత్యక్షంగా. మరికొందరికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని అధికారులు చెప్తున్నారు. 1200 ఎకరాల విస్తీర్ణంలో ఈ సోలార్ పార్కు ఏర్పాటుకానుంది."ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పునరుత్పాదక ఇంధన రంగంలో క్లీన్‌మాక్స్ సంస్థ పెట్టుబడిని స్వాగతిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్



క్లీన్ ఎనర్జీ పాలసీ 2024కి అనుగుణంగా, పెద్ద ఎత్తున గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా రాష్ట్రాన్ని బలోపేతం చేస్తుంది" అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఓ ప్రకటన విడుదల అయ్యింది.మరోవైపు ఉమ్మడి అనంతపురం జిల్లాలో కరవు పరిస్థితులు ఎక్కువ. దీంతో ఈ ప్రాంతం నుంచి అటు కర్నాటక, ఇటు హైదరాబాద్ ప్రాంతాలకు జనం వలస పోతుంటారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో డ్రోన్లు, ఏరోస్పేస్, సోలార్ పార్కులు ఏర్పాటు ద్వారా స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు అటు కర్ణాటక రాజధాని బెంగళూరు, ఇటు తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు మధ్యలో ఉండటంతో ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు సంస్థలు ఆసక్తి చూపుతున్నారు. జాతీయ రహదారి సౌకర్యం, సమీపంలోనే విమానాశ్రయాలు ఉండటంతో ఆసక్తి చూపుతున్నారు.

## విజయవాడవాసులకు పండగే..

## కొత్తగా 100 ఎలక్ట్రికల్ బస్సులు,

## 11 రూట్‌లలో పరుగులు

**విజయవాడ :** ఏపీకి కేంద్రం పీఎం ఈ–బస్ సేవా పథకం కింద విద్యుత్ బస్సులు కేటయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ బస్సుల్లో విజయవాడకు ఏకంగా 100 బస్సుల్ని కేటాయించారు. అయితే ఈ బస్సులు మరో ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు. ఈ బస్సుల నిర్వహణ కోసం విద్యాధరపురం డిపోలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ బస్సులు మొత్తం 11 రూట్లలో అందుబాటులోకి రానున్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సహకారంతో పీఎం ఈ–బస్ సేవా పథకం ద్వారా రాష్ట్రానికి ఎలక్ట్రికల్ బస్సులు తీసుకొస్తోంది. ప్రధాన నగరాలకు ఈ బస్సుల్ని కేటాయించారు.. అయితే విజయవాడకు కూడా భారీగా బస్సుల్ని కేటాయించారు. విజయవాడకు మొత్తం 100 బస్సులు కేటాయించారు.. ఈ బస్సుల నిర్వహణ కోసం విద్యాధరపురం డిపోలో ఏర్పాట్లు చేయనున్నారు. ఈ బస్సులకు సంబంధించిన ఒప్పందం కూడా పూర్తి చేయగా.. మరో ఆరు నెలల్లో బస్సులు విజయవాడలో పరుగులు తీయనున్నాయి. ఈ ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ భారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే.విజయవాడ నగరంలో మొత్తం 400 బస్సు?లు ఉన్నాయి.. అయితే కొత్తగా ఎలక్ట్రిక్ బస్సులు రానుండటంతో.. పాత బస్సుల్ని పక్కన పెడతారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులతో దాదాపుగా 7వేల లీటర్ల డీజిల్ వరకు ఆదా అవుతుంది.. కాలుష్యం కూడా తగ్గుతుందంటున్నారు. విద్యాధరపురం డిపోలో ఈ బస్సుల నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకాదు విద్యాధరపురం డిపోను పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సుల కోసం కేటాయిస్తున్నారు.. అక్కడ ఉన్న బస్సుల్ని పొరుగున ఉన్న డిపోలకు తరలిస్తారు.. ఉద్యోగుల్ని కూడా అక్కడికి పంపిస్తారని చెబుతున్నారు.విద్యాధరపురం డిపోలో అవసరమైన పనులు చేపట్టేందుకు రూ.12.5 కోట్లు కేటాయించారు. ఈ ఎలక్ట్రిక్ బస్సుల కోసం సబ్ స్టేషన్ (6,000 కేవీ), ఛార్జింగ్ స్టేషన్ నిర్మిస్తారు. మొత్తం 20 ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో పాయింట్‌లో ఐదు బస్సుల్ని ఛార్జ్ చేసుకోవచ్చు. అయితే నిధుల్లో కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం సమకూరుస్తాయి. ఈ బస్సుల నిర్వహణ బాధ్యతను పినాకిల్ మొబిలిటీ సంస్థకు అప్పగించారు. ఈ బస్సుల్లో విధులు నిర్వహించేందుకు మొత్తం 250 మంది డ్రైవర్లను పినాకిల్ సంస్థ సమకూరుస్తుంది. ఈ బస్సులకు సబంధించి అవసరమైన 250 మంది కండక్టర్లను ఆర్టీసీ సర్దుబాటు చేయనుంది. ఒక్కో బస్సులో 40 సీట్లు ఉంటాయి.. అలాగే ఉచిత బస్సు పథకం స్త్రీశక్తి కూడా వర్తిస్తుంది. విజయవాడకు కేటాయించిన మొత్తం 100 బస్సులు 11 రూట్లలో అందుబాటులోకి రానున్నాయి.

## జగన్ చేతకానితనం వల్లే సీమ లిఫ్ట్ ఆగింది

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ మంత్రి హరీశ్ రావు స్వయంగా ప్రకటించారు. అలాంటప్పుడు, నాలుగేళ్లుగా అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం ఏం చేసింది? కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయకుండా నిర్లక్ష్యం వహించింది మీ అసమర్థత కాదా?" అని పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, ప్రాజెక్టులు కొట్టుకుపోవడానికి కారణమైన జగన్ రెడ్డి ఓ రాయలసీమ ద్రోహి అని వారు అభివర్ణించారు. తమ ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు. "రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో వైసీపీ ప్రభుత్వం సీమకు 1 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదు. కానీ, మేం హంద్రీనీవా పనులు పూర్తి చేసి 190 రోజుల్లోనే 44 టీఎంసీల నీటిని తరలించాం. ప్రస్తుతం రాయలసీమ ప్రాజెక్టుల్లో 366 టీఎంసీల నీటిని నిల్వ చేశాం. ఇది మా నాయకుడు చంద్రబాబు సమర్థతకు నిదర్శనం" అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 20 నెలల్లోనే రూ.8 వేల కోట్లు ఖర్చు చేసిందని, తాజా బడ్జెట్‌లో మరో రూ.10,014 కోట్లు కేటాయించిందని వివరించారు. వైసీపీ ప్రభుత్వం జీఓ 365 తెచ్చి 102 సాగునీటి ప్రాజెక్టులను రద్దు చేసిందని, గోరుకల్లు, గాలేరు–నగరి వంటి ప్రాజెక్టులను పూర్తిగా విస్మరించిందని మంత్రులు ఆరోపించారు. "మీ దరిద్రపు పాలనలో, మీ అసమర్థ నాయకుడి చేతకానితనం వల్లే రాయలసీమ లిఫ్ట్ ఆగిపోయింది. ఆ నిజాన్ని కప్పిపుచ్చి ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు ఒక యజ్ఞంలా పనిచేస్తుంటే, వైసీపీ నేతలు రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు" అని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ హయాంలో నిలిచిపోయిన పనులకు మమ్మల్ని బాధ్యులను చేసే ప్రయత్నాన్ని మానుకోవాలని వారు హితవు పలికారు.

## పది విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక

-మొదటిపేజీ తరువాయి

గతంలోకంటే పదిలో ఉత్తమ ఫలితాలు రాబట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తోంది. ఈ నిర్ణయం మంచి ఫలితాలను ఇస్తోందని విద్యార్థులు, ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఇది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు ఎంతో దోహదం చేస్తుందంటున్నారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవడంతో పాటు ఆహారపరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. ఏప్రిల్? 1 వరకు పరీక్షలు జరగనున్నాయి. కూటమి ప్రభుత్వం ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న వంద రోజులు ప్రణాళిక మెరుగైన ఫలితాలు సాధనకు ప్రయోజనకరంగా మారుతుందని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడతున్నారు. డిసెంబర్ 6 నుంచి నూరు శాతం పది ఫలితాల కోసం 100 రోజుల ప్రణాళిక పేరిట విద్యార్థులకు ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారు. పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు సంపూర్ణంగా సిద్ధమవ్వడానికి, పబ్లిక్ పరీక్షల కంటే 100 రోజుల ముందు (సాధారణంగా డిసెంబర్ నుంచి) ప్రభుత్వం అమలు చేసే ప్రత్యేక ప్రణాళికే ఈ 100 రోజుల యాక్షన్ ప్లాన్. దీని ముఖ్య ఉద్దేశం సిలబస్ పూర్తి చేయడం, రివిజన్, బలహీన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉత్తీర్ణత శాతం పెంచడం. పాఠశాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రతి రోజు ఒక సబ్జెక్టులో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా శిక్షణ ఇస్తే మెరుగైన ఫలితాలు సాధ్యపడతాయని ఉపాధ్యాయులు కూడా అభిప్రాయపడుతున్నారు.

**ప్రతి రోజూ పరీక్షలు నిర్వహిస్తూ...**

వంద రోజుల పాఠ్య ప్రణాళికలో భాగంగా రోజుకు ఒక సబ్జెక్టులో షెడ్యూల్ ప్రకారం ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతిలోని పాఠ్యాంశాలను రివిజన్ చేసి, అదే సబ్జెక్టుకు సంబంధించి పరీక్ష నిర్వహిస్తున్నారు. దీంతో వారి ప్రగతిని గుర్తించి షైనింగ్ స్టార్లు, రైజింగ్ స్టార్లుగా విభజిస్తున్నారు. ఏ, బీ గ్రేడు సాధించిన వారిని షైనింగ్ స్టార్లుగా గుర్తిస్తున్నారు. సీ, డీ గ్రేడ్లు వచ్చిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధపెట్టి సంవత్సరాంతం పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. "ప్రభుత్వం తీసుకువచ్చిన వంద రోజుల యాక్షన్ ప్లాన్ మంచి ఫలితాలను ఇస్తోంది. ప్రతి సబ్జెక్టులో 7 డైలీ స్లిప్ టెస్టులు అయ్యాయి. యాక్షన్ ప్లాన్ వల్ల చదివిందే చదువుతూ, రివిజన్ చేయటం వల్ల అది మన మైండ్?లో గుర్తుండిపోతుంది. దీనివల్ల ప్రీ ఫైనల్?లో కూడా మంచి మార్కులు వచ్చాయి. అలాగే ఉదయం నుంచి సాయంత్రం వరకు తరగతిలోని పాఠ్యాంశాలను రివిజన్ చేసి, అదే సబ్జెక్టుకు సంబంధించి పరీక్ష నిర్వహిస్తున్నారు. దీనివల్ల మేం చేస్తున్న తప్పులను తెలుసుకుని తరువాత పరీక్షలో ఆ తప్పులు చేయకుండా జాగ్రత్త పడుతున్నాం." – విద్యార్థులు ప్రభుత్వం వంద రోజుల ప్రణాళిక అమలులోకి తేవడం పేద విద్యార్థులకు ప్రయోజనకరంగా మారుతోందని, నూరు శాతం ఫలితాలు సాధిస్తే వచ్చే ఏడాది ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు నమోదు పెరిగే అవకాశముంటుందని ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు ఉచితంగా అందించే స్ఫూర్తి స్టడీ మెటీరియల్, ఉపాధ్యాయ సంఘాలు అందించే మెటీరియల్‌ను విద్యార్థులు అభ్యసిస్తే ఉత్తమ ఫలితాలు పొందవచ్చని వారు అభిప్రాయపడుతున్నారు. "వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా విద్యార్థుల ప్రగతి బట్టి షైనింగ్ స్టార్లు, రైజింగ్ స్టార్లుగా విభజిస్తున్నాం. ఏ, బీ గ్రేడు సాధించిన వారిని 100 శాతం మార్కులు సాధించేలా తీర్చిదిద్దుతున్నాం. అలాగే సీ, డీ గ్రేడ్లు వచ్చిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. విద్యార్థులు ఈ సమయంలో రోజూ కనీసం 7 గంటలు నిద్రపోవాలి. అలాగే బయటి జంక్ ఫుడ్?లను తినరాదు. పదునుగా ఉన్న వస్తువులను వాడరాదు. తల్లిదండ్రులు వారి పిల్లలకు ఎటువంటి పనులు అప్పగించరాదు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

## సచివాలయం, హెచ్ఓడీ టవర్లలో శాఖలకు స్థలం

-మొదటిపేజీ తరువాయి

సీఎస్ ఆదేశాలు: మంత్రులు, విభాగాధిపతులు, కార్యదర్శులు, మిడిల్ లెవెల్ అధికారులు ఇలా వివిధ కేటగిరీల వారీగా కేటాయించే ప్రామాణిక స్థల విస్తీర్ణాన్ని ఆ సర్క్యులర్‌లో పొందుపరిచారు. ఆయా శాఖలు, విభాగాల్లో కేటగిరీల వారీగా వర్కింగ్ స్ట్రెంగ్త్ , శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ వివరాలకు అనుగుణంగా దేనికోసం ఎంత స్థలం కేటాయించాలనే దానిపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులు చేస్తుంది. శాంక్షన్డ్, వర్కింగ్ స్ట్రెంగ్త్ వివరాల్ని పట్టిక రూపంలో సాధారణ పరిపాలనశాఖకు ఈ మెయిల్ ద్వారా పంపించాలని సంబంధిత అధికారులను సీఎస్ ఆదేశించారు.

## 11 బిలియన్ డాలర్ల విలువైన ఏఐ డేటా సెంటర్

**విశాఖపట్టణం :** విశాఖపట్నంలో 11 బిలియన్ డాలర్ల విలువైన ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు అవుతుందనే వార్త రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అంత పెద్ద స్థాయిలో పెట్టుబడి వస్తే నిజంగా మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయా అనే ప్రశ్న తల్లిదండ్రులలో, యువతలో సహజంగానే వస్తోంది. ముఖ్యంగా ఐటీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్ వంటి రంగాల్లో అవకాశాలు పెరుగుతాయని ప్రచారం జరుగుతోంది.డేటా సెంటర్ అంటే పెద్ద మొత్తంలో సమాచారాన్ని నిల్వ చేయడం, ప్రాసెస్ చేయడం, నిర్వహించడం కోసం ఏర్పాటు చేసే సాంకేతిక వసతి. ఏఐ ఆధారిత కేంద్రం అంటే మెషిన్ లెర్నింగ్ , క్లౌడ్ కంప్యూటింగ్, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక సేవలను అందించే స్థలం. ఇలాంటి ప్రాజెక్టు వస్తే నిర్మాణ దశలోనే వేలాది మందికి తాత్కాలిక ఉపాధి లభిస్తుంది. సివిల్ పనులు, ఎలక్ట్రికల్, సెక్యూరిటీ, లాజిస్టిక్స్ రంగాల్లో స్థానికులకు పని దొరకవచ్చు.అయితే శాశ్వత ఉద్యోగాల విషయంలో వాస్తవ పరిస్థితి కొంచెం భిన్నంగా ఉంటుంది. డేటా సెంటర్లలో పనిచేసే సిబ్బంది ఎక్కువగా టెక్నికల్ నైపుణ్యాలు కలిగినవారే. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్లు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, డేటా సైంటిస్టులు వంటి ప్రత్యేక శిక్షణ పొందినవారికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి. కాబట్టి మన పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే సంబంధిత విద్య, నైపుణ్యాలు ఉండాలి. కేవలం ప్రాజెక్టు రావడం మాత్రమే సరిపోదు.ఇంకా ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఇలాంటి భారీ పెట్టుబడులు నగర అభివృద్ధికి దోహదం చేస్తాయి. రోడ్లు, విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్ కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయి. దీని వల్ల ఇతర ఐటీ కంపెనీలు కూడా విశాఖపట్నం వైపు ఆకర్షితమయ్యే అవకాశం ఉంది. ఐటీ ఎకోసిస్టమ్ ఏర్పడితే పరోక్షంగా మరిన్ని ఉద్యోగాలు సృష్టించబడతాయి. హోటళ్లు, రవాణా, రెంటల్ హౌసింగ్ వంటి రంగాలు కూడా లాభపడతాయి.అయితే ఈ ప్రాజెక్టు నిజంగా ఎప్పుడు ప్రారంభమవుతుంది, ఎంతకాలంలో పూర్తి అవుతుంది, ఎంతమందికి ప్రత్యక్ష ఉద్యోగాలు ఇస్తుంది వంటి అంశాలు అధికారిక ప్రకటనలపై ఆధారపడి ఉంటాయి. కొన్ని సందర్భాల్లో పెద్ద మొత్తాల పెట్టుబడులు ప్రకటించినా, అవి దశలవారీగా అమలు అవుతాయి.

# విద్యాశాఖ మంత్రి తో కార్మిక శాఖ మంత్రి కుటుంబం

- ఆతిథ్యానికి ఆభరణంఠ ఆత్మీయతకు ఆదర్శం
- ఎంత ఎదిగినా ఒదుగుతూనే ఆత్మీయత పంచుతున్న లోకేష్
- పదవంటే వినయ, విధేయతలకు అలంకారమని ఆత్మీయ విందుతో చాటిన మంత్రి లోకేష్
- ఆత్మీయ విందులో పాల్గొన్న మంత్రి సుభాష్ కుటుంబం





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి:** నవ్యాంధ్రప్రదేశ్ రథసారధి, స్వర్ణాంధ్ర సృష్టికర్త, దేశ రాజకీయల్లో ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ కలిగిన సీఎం నారా చంద్రబాబు నాయుడు తనయుడు.. ఐటీ, విద్యాశాఖ, మానవ వనరుల శాఖ మంత్రి.. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వంటి స్థాయిలో ఉన్నా సరే.. మచ్చుకైనా ఎక్కడా గర్వం లేదు..హంగూ..ఆర్భాటము అసలే లేదు.. వయసులో చిన్నవాడైనా.. గొప్ప మనసున్న వాడు.. ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండమనే పెద్దల మాటలను తూఛా తప్పకుండా పాటించే మా అభిమాన నాయకుడు నారా లోకేష్ అంటూ రాష్ట్ర మంత్రులు.. ఎంపీలు.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వారి కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేష్ అతిధి మర్యాదకు, ఆప్యాయతకు ఫిదా అయ్యారు. మంగళవారం రాత్రి ఉండవల్లి నివాసం వేదికగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యులకు ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు రాజకీయ వేదికలా కాకుండా ఒక కుటుంబ సమ్మేళనంగా, స్నేహ సౌహార్ధాల సందడిగా అద్భుతంగా నిలిచింది.

అతిథి దేవోభవ భావంతో స్వాగత విందుకు విచ్చేసిన ప్రతి అతిథిని వ్యక్తిగతంగా పలకరించి,హృదయపూర్వకంగా ఆహ్వానిస్తూ మంత్రి లోకేష్ చూపిన ఆతిథ్య గౌరవం అందరినీ ఆకట్టుకుంది. నాయకుడిగా కాకుండా .. ఇంటి పెద్దగా, కుటుంబ సభ్యుడిగా ఆతిథ్యాన్ని అందించడం ప్రత్యేకతగా నిలిచింది. అక్కడకు వచ్చిన చిన్నారులతో ముసి ముసి నవ్వులు ..చిలిపి క్షణాలుఠ చిరునవ్వుల జల్లులుతో తడిసి ముద్దయ్యారు. మంత్రి లోకేష్ చిన్నపిల్లలను ఎత్తుకుని ముద్దు చేస్తూ.. హై–ఫై ఇస్తూ, వారితో సరదాగా ముచ్చటిస్తూ గడిపిన క్షణాలు విందుకు వచ్చిన కుటుంబాలకు మరపురాని అనుభూతిని ఇచ్చాయి. మంత్రి లోకేష్ స్నేహసౌమ్య స్వభావం ఆత్మీయ విందులో ఆనంద వాతావరణాన్ని నింపింది.

మహిళల గౌరవార్థం మంగళగిరి చేనేత శాల నుంచి ప్రత్యేకంగా తెప్పించిన చేనేత చీరలను కానుకగా ఇచ్చి, మహిళలను తోబుట్టువులుగా భావిస్తూ చేనేత పట్టు చీరలు అందజేయడం ద్వారా మహిళా గౌరవానికి ప్రతీకగా నిలిచారు. సంప్రదాయం, సంస్కృతి, సోదర భావం..ఈ మూడు విలువలను ఒకే కానుకలో ప్రతిబింబింపజేసిన తీరుకు మహిళలు హర్షం వ్యక్తం చేశారు. పదవి ఉన్నతమైనాఠ మనసు మరింత వినయమని ప్రశంసించారు.

అత్యంత కీలక శాఖల మంత్రిగా ఉన్నప్పటికీ ఎలాంటి ఆడంబరాలు లేకుండా ప్రతి అతిథితో సాదాసీదాగా, సమానంగా మెలగడం అందరినీ ఆశ్చర్యపరిచింది. నాయకత్వంలో వినయం, వ్యవహారంలో మానవత్వం, వ్యక్తిత్వంలో ఆత్మీయత మంత్రి లోకేష్ తీరును ప్రముఖులు ప్రశంసించారు. ఆత్మీయ విందు ఆధ్యాంతం రాజకీయ వేదికలా కాకుండా కుటుంబ వేడుకలా సాగి ఆత్మీయ విందు పరస్పర అనుబంధాలను మరింత బలపరిచింది. నాయకుడు అతిథి అనే దూరాన్ని తొలగించి కుటుంబ సభ్యుల మధ్య ఉన్న ఆప్యాయతను సృష్టించగలిగిన అరుదైన సందర్భమని విందులో పాల్గొన్నవారు పేర్కొన్నారు. పదవులు వ్యక్తిని గొప్పవాడిని చేయవుఠ వ్యక్తిత్వమే పదవిని గొప్పదాన్ని చేస్తుంది అనే సత్యాన్ని తన ఆత్మీయ ఆతిథ్యంతో మంత్రి నారా లోకేష్ మరోసారి చాటిచెప్పారు. ఈ ఆత్మీయ విందులో మంత్రి వాసంశెట్టి సుభాష్ దంపతులు, ఇద్దరు పిల్లలు,మంత్రి తండ్రి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, పాల్గొన్నారు. మంత్రి లోకేష్ ను ఎంతగానో అభిమానించే మంత్రి సుభాష్, వారి కుటుంబ సభ్యులుతో మంత్రి లోకేష్ పలు విషయాలు ఆసక్తికరంగా అడిగి తెలుసుకున్నారు. మంత్రి సుభాష్ కవల పిల్లలు ఇద్దరితో మంత్రి లోకేష్ సమయం వెచ్చించి సరదాగా గడిపారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ సీఎం చంద్రబాబు,మంత్రి లోకేష్, లోకేష్ తనయుడు దేవాన్ష్ చిత్రపటాన్ని బహుమతిగా అందచేయగా, వాసంశెట్టి సత్యం భగవద్గీతను బహుమతిగా అందజేశారు. అనంతరం రామచంద్రపురం నియోజకవర్గంలో మంత్రి సుభాష్ వ్యక్తిగతంగా చేస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలు, అలాగే సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలు మంత్రి లోకేష్ తెలుసుకొని ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఆత్మీయ విందు కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాకినాడ జిల్లాల పార్లమెంటు నియోజక వర్గాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కుటుంబాలతో సహా హాజరయ్యారు.

# కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేయండి

- కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు,ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను ప్రత్యేకంగా కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి.





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి ఫిబ్రవరి:26 :**రాష్ట్రంలో కొన్ని ఏళ్లుగా వివిధ ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని అప్పటి ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ ప్రభుత్వపాలకులు వీరికి తీవ్ర అన్యాయం చేసి పూర్తిమోసం చేశారని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు దీటుగా కొన్ని ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కూటమి ప్రభుత్వంలో క్రమబద్ధీకరణ చేసి న్యాయం చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను ప్రత్యేకంగా కలసి కోరారు. విజయవాడలోని అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ను ప్రత్యేకంగా కలసి కాంట్రాక్టు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి తన లేఖ ద్వారా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా వెల్లడించారు. రాష్ట్రంలో సుమారు 50వేలమంది కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ద్వారా వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగుల కు సమాన స్థాయిలో విధులు నిర్వర్తిస్తూ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ద్వారా వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రభుత్వం అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేయడంలో వీరి పాత్ర ఎనలేనిదన్నారు . ఒకవైపు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు చాలీచాలని వేతనాలతో కుటుంబాన్ని పోషించుకుంటూ మానసిక ఒత్తిళ్లకు ఆర్థిక ఇబ్బందులతో ప్రభుత్వ విధుల్లో నెట్టుకొస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం గుర్తించి అర్హులైన వారందరినీ క్రమబద్ధీకరణ చేసి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు లభించే సమాన స్థాయి సమాన వేతనం తో పాటు మెడికల్ రియంబర్స్మెంట్ , ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వమిచ్చే బెనిఫిట్స్ ఈ ఉద్యోగులు పూర్తిగా కోల్పోయారని తెలిపారు.

అప్పటి వైసిపి ప్రభుత్వ పెద్దలు ఈ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని అప్పటి ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని తీవ్ర అన్యాయం చేసి పూర్తిగా మోసం చేశారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయారు. అలాంటి కాంట్రాక్టు ఉద్యోగులను కూటమి ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర మంత్రులు ఉన్నతాధికారులతో ఒక కమిటీ వేసి తక్షణం అర్హులైన కాంట్రాక్టు ఉద్యోగులను క్రమ వర్గీకరణ చేపట్టి ఎన్నో ఏళ్లుగా కలలు కంటున్న వారి ఆశలను ఈ ప్రభుత్వం నెరవేరిస్తే ఈ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును జీవితాంతం ఆ కుటుంబాలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాయని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా విన్నవించారు.

# విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమాల్లో పరిటాల శ్రీరామ్





- శాంతి నగర్ లో శ్రీ వరాల వరసిద్ధి వినాయక విగ్రహా పున:ప్రతిష్ఠ
- వైఎస్ఆర్ కాలనీలో శ్రీ సీతారామలక్ష్మణ సమేత అంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ట

**అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 26:** ధర్మవరం పట్టణంలోని పలు కాలనీల్లో జరిగిన దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. పట్టణంలోని శాంతి నగర్ లో శ్రీ వరాల వరసిద్ధి వినాయక విగ్రహా పున:ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. గోపుర కలశ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలను భక్తి శ్రద్ధలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం మేరకు పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన శ్రీరామ్ కు స్థానికులు, ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆయనకు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరామ్ ప్రారంభించారు. వైఎస్ఆర్ కాలనీలో జరిగిన శ్రీ సీతారామలక్ష్మణ సమేత అంజనేయ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమానికి కూడా హాజరయ్యారు. అక్కడ కాలనీ వాసులు శ్రీరామ్ కు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఒక్కర్నీ పలుకరిస్తూ శ్రీరామ్ ముందుకెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. ఆ స్వామి వారి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఎప్పటికీ ఉండాలని.. వారంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ధర్మవరంలో మొదటి నుంచి ఆధ్యాత్మికత ఎక్కువ అని.. ఇటీవల కాలంలో అన్ని కాలనీల్లో ఆలయాలు నిర్మాణాలు జరగడం మంచి పరిణామమన్నారు.

## తోలుబొమ్మలాట కళ తెలుగు టీవీ "జీ తెలుగు" లో ప్రత్యక్షం



**అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 26:** మెల్లగా మెల్లగా అంటూ తల్లీ కూతుళ్ళ సంభాషణ తో మాట్లాడే తోలుబొమ్మ లాట కళ జీ తెలుగు టీవీ సీరియల్స్ చూస్తున్న పలువురు మహిళలను అక్కర్శించింది.! ధర్మవరం మండలం లో తోలుబొమ్మలాట కళాకారులు పలువురు తమ కళ తెలుగు టీవీ జీ తెలుగు వరకూ విస్తరించడం విశేషం అన్నారు. ఈ ప్రసారం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

## దేవాలయాల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

- దేవాదాయశాఖ మంత్రి ఆనంకి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి
- మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ ను కలిసిన ఎమ్మెల్యే సునీత







**అంకుశం న్యూస్ అనంతపురం ఫిబ్రవరి 26:** రాప్తాడు నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని.. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె మంత్రిని ప్రత్యేకంగా కలసి ఆలయాల పరిస్థితి గురించి చర్చించి.. నిధుల మంజూరు కోసం వినతి పత్రం అందజేశారు. జిల్లాలో ప్రసిద్ధి చెందిన పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 14.20 కోట్లు మంజూరు చేయాలని కోరారు. శ్రీ పండమేటి వెంకటరమణ స్వామి దేవాలయంకి అదనంగా గాలిగోపురం, రోడ్డు, భజన మందిరం, శ్రీదేవి భూదేవి మందిరాలు నిర్మాణం, ధ్వజస్తంభం, లక్ష్మీదేవి దేవాలయ నిర్మాణం, రాజగోపురం, ప్రాకారం, ఫ్లోరింగ్ కోసం రూ. 5.86 కోట్లు మంజూరు చేయాలని కోరారు. రామగిరి మండలం నసనకోట శివాలయం, వెంకటాపురంలో ఉన్న పెద్దమ్మ గుడి, గంగంపల్లి తండాలో ఉన్న మారెమ్మ గుడి, ఎస్సీ కాలనీ మాదాపురంలో ఉన్న పెద్దమ్మ గుడి, అలాగే చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం శివాలయం, ఆత్మకూరు మండలం తలుపూరు పెద్దమ్మ అమ్మవారి దేవాలయాలు నిర్మాణాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం రూరల్ మండలం సోమల దొడ్డిలో ఉన్న అశ్వర్థ నారాయణస్వామి ఆలయం మరమ్మత్తులు, డైనింగ్ హాల్ నిర్మాణం కోసం నిధులు అవసరం అన్నారు. నియోజకవర్గంలోని 6మండలాల్లోని దేవాలయాలకు ధూప దీప నైవేద్యం, అర్చకుల జీతాల కోసం కమిషనర్ కి నివేదికలు పంపామన్నారు. నియోజకవర్గంలో 45 భజన మందిరాలను మంజూరు చేసి నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే సునీత వినతులపై మంత్రి ఆనం సానుకూలంగా స్పందించారు. అన్ని అంశాలు పరిశీలించి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు మాజీ ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ని శాసనసభ స్పీకర్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీత మర్యాదపూర్వకంగా కలిశారు. గత ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఇద్దరు మంత్రులుగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి గురించి చర్చించుకున్నారు. నియోజకవర్గంలో ఆసుపత్రుల నిర్మాణాలు కోసం అవసరమైన నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో రాప్తాడులో చాలా అభివృద్ధి చేశారని మాజీ మంత్రి కామినేని అన్నారు.

## హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎస్వీ ఆలయంలో పుష్ప సుగంధాల పరిమళం

- వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగ మహోత్సవం





**అంకుశం ప్రతినిధి హైదరాబాద్ ఫిబ్రవరి 26:** హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం దివ్యమైన పుష్పసుగంధాలతో, భక్తి పారవశ్య వాతావరణంలో పుష్పయాగ సేవ అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ ఆలయంలో ఫిబ్రవరి 17 నుండి 25వ తేదీ వరకు జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిసిన విషయం విదితమే. నిత్యకైంకర్యాలు, బ్రహ్మోత్సవాల సందర్భంగా అర్చకులు, పరిచారకులు, అధికారులు, భక్తులవల్ల తెలియకుండానే ఏవైనా లోపాలు సంభవించి ఉంటే, వాటి నివృత్తి కోసం పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ఉదయం 5.00 గంటల నుండి 6.30 గంటల వరకు యాగశాలలో వేదపండితులచే వైదిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉదయం 9.00 నుండి 11.00 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనం వంటి దివ్య ద్రవ్యాలతో అభిషేకం చేసి స్వామివారిని శోభాయమానంగా అలంకరించారు. మధ్యాహ్నం 3.00 నుండి 5.00 గంటల వరకు పుష్పయాగం కన్నులపండువగా సాగింది. 12 రకాల పుష్పాలు, 6 రకాల పవిత్ర ఆకులతో స్వామివారికి పుష్పసమర్పణలు నిర్వహించారు. చామంతి, రోజా, గన్నేరు, సంపంగి, మల్లె, కనకాంబరం, తామర, కలువ, మాను సంపంగి తదితర పుష్పాలతో పాటు తులసి, దవనం, మరువం, బిల్వం, పన్నీరాకు వంటి ఆకులను వినియోగించారు. ఈ మహోత్సవం కోసం సుమారు 2 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా సమర్పించారు. బెంగళూరు నుండి ప్రత్యేకంగా పుష్పాలు అందాయి.

ఈ కార్యక్రమంలో టీటీడీ ఎల్.ఏ.సీ చైర్మన్ శ్రీ ఏ.వి.రెడ్డి, ఏఈవో శ్రీ రమేశ్, ఆలయ అర్చకులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్ కుమార్, హరి తదితర అధికారులు మరియు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్న వేగుళ్ళ లీలాకృష్ణ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి:** ప్రముఖ పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన కాణిపాకం స్వయంబు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్త, రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లీలా కృష్ణ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి మరియు శాంతి సౌభ్రాతృత్వాల కోసం భగవంతుని ప్రార్థించారు. అనంతరం ఆలయ చైర్మన్ లీలాకృష్ణ కు శాలువా కప్పి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఆలయ వేదపండితుల తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు.

# సమాజానికి మార్గదర్శకులు జర్నలిస్టులు

**– : కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్**

**– : కలెక్టరేట్ లో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్..**





**అంకుశం న్యూస్ అనంతపురం, ఫిబ్రవరి 26 :** జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులు అని కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. గురువారం ఉదయం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో 2026 – 27వ సంవత్సరానికి సంబంధించి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేసి ప్రారంభించారు.లిఈ సందర్భంగా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి అర్హత కలిగిన ప్రతి ఒక్క జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేయాలన్నారు. అక్రిడిటేషన్ కార్డులను జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులై ఉండి ఇంకనూ మిగిలిపోయి ఉన్న జర్నలిస్టులకు త్వరలోనే రెండవ దఫా కమిటీ సమావేశంలో మంజూరు చేస్తామని తెలిపారు.లిజిల్లా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదం మేరకు అనంతపురం జిల్లాలో తొలి విడతగా 607 అక్రిడిటేషన్ కార్డులను పంపిణీ చేయనున్నామని ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ మరియు డిఎంఏసి మెంబర్ కన్వీనర్ ఏ.బాలకొండయ్య తెలిపారు. ఈరోజు నుంచి అక్రిడిటేషన్ కార్డులను పంపిణీ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో పని దినాలలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.లిఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఏ.షఫీఉల్లా, ఆర్.రామంజినేయులు, ప్రసాద్, ఐ.అండ్.పీఆర్ ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, పిఆర్ఓ వి.సూర్యనారాయణ రెడ్డి, టైపిస్ట్ దామోదర్ రెడ్డి, టెక్నీషియన్ కమల్, ఫోటోగ్రాఫర్ కోటప్ప, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలను ప్రోత్సహించండి

**– పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయాలి**

**– అధేసించిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**





**అంకుశం న్యూస్ పుట్టపర్తి ఫిబ్రవరి 2 6 :** శ్రీ సత్య సాయి జిల్లాలో పరిశ్రమలు పెట్టే వారికి ప్రోత్సాహకాలు అందజేయాలని వారికి అన్ని విధాలుగా అండగా ఉండాలని పరిశ్రమలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వెంటనే అనుమతులు మంజూరు చేయాలని సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.˘లెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు శ్రీ ఎ. శ్యామ్ ప్రసాద్ గారి అధ్యక్షతన జిల్లా స్థాయి పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (DIPC) సమీక్షా సమావేశం జరిగింది. పరిశ్రమలకు కావాల్సిన వివిధ శాఖల అనుమతులను జాప్యం లేకుండా వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. MoUనవంబర్ 2024 పెట్టుబడుల సదస్సులో కుదుర్చుకున్న 12 ఒప్పందాల (MoU) పురోగతిని సమీక్షించారు. వాటికి భూ కేటాయింపులు, అనుమతులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పెట్టుబడి రాయితీ కింద 16 పరిశ్రమలకు, వడ్డీ రాయితీ కింద ఒక పరిశ్రమకు రాయితీలను మంజూరు చేశారు.AP MSME కింద జరుగుతున్న పనులను లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలన్నారు. PMEGP &PM Vishwakarma: ఈ పథకాల కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు బ్యాంకర్లు త్వరగా రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రమణ కుమార్, DIC జనరల్ మేనేజర్ నాగరాజు, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (APPCB) అధికారులు మరియు ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా-పీఏబిఆర్ కాలువల్ని అనుసంధానం చేయండి

**– అసెంబ్లీలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**– సాగునీటి సమస్యలపై మరోసారి వాణి వినిపించిన పరిటాల సునీత**



**అంకుశం న్యూస్ అనంతపురం ఫిబ్రవరి 26ద:** హంద్రీనీవా–పీఏబిఆర్ కాల్వలను అనుసంధానం చేసి నిర్దేశిత చెరువులకు సాగునీరు అందించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీ వేదికగా విజ్ఞప్తి చేశారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మరోసారి రాప్తాడు నియోజకవర్గంలో సాగునీటి సమస్యలపై తన వాణి వినిపించారు. జీరో అవర్ లో ఆమె మాట్లాడుతూ పిఏబిఆర్ కుడి కాలువ ద్వారా రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లోని చెరువులకు ప్రతి ఏటా నీరు విడుదల చేస్తున్నా.. ఎప్పుడూ కనీసం 30శాతం కూడా ఇవ్వలేదన్నారు. దీని వలన రైతులకు నిరాశ మిగులుతోందని పంటలు నష్టపోతున్నారన్నారు. అందుకే ఆత్మకూరు మండలంలోని హంద్రీ–నీవా ప్రధాన కాలువ నుంచి అదే మండలంలోని పీఏబీఆర్ కుడి కాలువకు లింక్ కెనాల్ ఏర్పాటు చేస్తే రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని సుమారు 50చెరువులకు సాగు నీరు ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి ఆత్మకూరు మండలం వేపచెర్ల సమీపంలోని గోపాలప్ప కుంటకు నీరందిస్తే.. 5వందల ఎకరాల్లోని వంద బోరుబావులకు ఉపయోగం చేకూరుతుందన్నారు. బండమీదపల్లి చెరువుకు వస్తున్న పిల్ల కాలువ నుంచి 2కిలోమీటర్లు కొత్తగా కాలువ ఏర్పాటు చేస్తే.. పాలబావి, చెర్లోపల్లి, చాపట్ల, మరూరు, ముక్తాపురం చెరువులకు నీరు అందించవచ్చన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం వెంకటంపల్లి సమీపంలోని హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి పిల్ల కాలువ ద్వారా కనుముక్కల ఎర్ర చెరువు, మేడాపురం చెరువుకు నీరు ఇస్తే వెంకటంపల్లి, ఓబులంపల్లి, ఒంటికొండ, చిన్న మొగలయిపల్లి, పెద్ద మొగలయిపల్లి, మేడాపురం, కనుముక్కల, వెల్దుర్తి గ్రామాల రైతులకు ఉపయోగం చేకూరనుందన్నారు. ఈ కాలువ నిర్మాణానికి 6కోట్ల 30లక్షలతో అంచనాలు కూడా తయారు చేశారని.. వీటికి నిధులు అందించాలని కోరారు. మరోవైపు పేరూరు ప్రాజెక్టు పనులు పునఃప్రారంభంతో పాటు రైతులకివ్వాల్సిన పరిహారం మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ప్రాజెక్టు 2018లో ప్రారంభించగా.. జగన్ రెడ్డి వచ్చాక అన్ని పనులు ఆగిపోయాయని ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు...

## అమలాపురం పార్లమెంట్ జనసేన సాధక్ క్రియా వాలంటీర్లతో సమావేశంలో బండారు

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి:** జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు నేటి నుండి ప్రారంభం సందర్భంగా గురువారం బోడసకుర్రు BRK కన్వెన్షన్ నందు అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి పార్లమెంటరీ నియోజకవర్గ ఉద్యమి సభ్యత్వ నమోదు సమన్వయకర్త, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ , రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ గారితో కలిసి కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు. నేటి నుండి ప్రారంభమైన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించి బండారు శ్రీనివాస్ గారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 7నియోజకవర్గాల్లో అధికసంఖ్యలో వేగవంతంగా నమోదు కార్యక్రమం జరిగేలా చూడాలని స్థానిక నాయకులకు సూచించారు. ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ పార్టీని క్షేత్రస్థాయిలో బలంగా తీసుకువెళ్లాలని, పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఏదైతే మెంబర్షిప్ టూ లెండర్షిప్ ఆలోచనతో మొదలుపెట్టిన ఈ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి సాధక్ టీమ్ ద్వారా క్షేత్రస్థాయిలో చేరే విధంగా కృషిచేయాలన్నారు. రానున్న రోజుల్లో వచ్చే కమిటీలకు ఈ మెంబర్షిప్ అవసరం అని తెలిపారు. సాధక్ సభ్యులకు స్థానిక నాయకులు అన్ని విధాలుగా సహకరించాలని, అధిక సంఖ్యలో సభ్యత్వాలు జిల్లాలో నమోదు అవ్వాలని కోరారు.




## ఈ నెల 28న యన్.టి.ఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ

**– : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



**అంకుశం న్యూస్ అనంతపురం, ఫిబ్రవరి 26 :**

– ఒకరోజు ముందుగానే ఈనెల 28వ తేదీన యన్.టి.ఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 1వ తేదీన ఆదివారం సెలవు రోజు కావడంతో ఒక రోజు ముందుగానే ఫిబ్రవరి 28వ తేదీన పింఛన్ల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. శనివారం ఉదయం 7.00 గంటలకు గ్రామ మరియు వార్డ్ సచివాలయ సిబ్బంది ద్వారా పింఛనుదారుని ఇంటి వద్దకే పింఛను పంపిణీ చేయబడుతుందన్నారు.

– ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధికి కట్టుబడి ఉందని మరియు సమాజంలోని పేద మరియు బలహీన వర్గాల, ముఖ్యంగా వృద్ధులు మరియు అస్వస్థత, వితంతువులు వారి కష్టాలను తీర్చడానికి పెన్షన్ మొత్తాన్ని పెంచడం అనేది ఒక ప్రధాన సంక్షేమ చర్య, వైకల్యం ఉన్న వ్యక్తులకు, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు, మత్స్య కారులు, డప్పు కళాకారులు, చర్మకారులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు మరియు దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు మొదలైన వారికి గౌరవప్రదమైన జీవితాన్ని మరియు వారిని సురక్షితంగా ఉంచడానికి కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 2026 నెలకు సంబంధించి ఆనంతపురము జిల్లాలో 2,77,073 పింఛనుదారులకు రూ.123.99 కోట్లు ప్రభుత్వ నిధులు విడుదల చేయడం జరిగిందని తెలిపారు.లిపింఛనుదారులు ఈనెల 28వ తేదీన తమ తమ ఇంటి దగ్గరే ఉండి పింఛను సొమ్ము పొందగలరని కోరారు. ఎవరు కూడా పింఛను కొరకు సచివాలయాలకుగాని మరియు ఏ ఇతర కార్యాలయాలకు గాని వెళ్ళవలసిన అవసరం లేదన్నారు. పింఛను పంపిణీ రెండు రోజులు అనగా 28.02.2026 తేదీ (శనివారము) మరియు 02.03.2026 తేదీ (సోమవారము) జరుగుతుందన్నారు. మొదటి రోజే పింఛనుదారులందరికి పింఛను పంపిణీ చేస్తారని, ఎవరైతే మొదటి రోజు పింఛను పొందలేదో వారు రెండవ రోజు సచివాలయము దగ్గరకు వెళ్లి మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు పింఛను పొందవచ్చునని తెలిపారు.

## స్నేహ బంధం బలోపేతమే మంత్రి నారా లోకేష్ విందు.

**– ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



నంద్యాల జిల్లా ఎంపీ, ఎమ్మెల్యే లతో మంత్రి నారా లోకేష్



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిసిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివచరణ్ రెడ్డిలు

**అంకుశం న్యూస్ నంద్యాల ఫిబ్రవరి 26:** ఉరుకు పరుగుల రాజకీయ జీవితంలో కొంత ప్రశాంతత, కుటుంబాల ఆత్మీయ కలయిక, పలకరింపు, స్నేహబంధం బలోపేతమే టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆత్మీయ విందు అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం అన్నారు. నంద్యాల జిల్లా ఉమ్మడి ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల కుటుంబ సభ్యులకు అమరావతిలో బుధవారం రాత్రి మంత్రి నారా లోకేష్ ఆత్మీయ విందు ఇచ్చారు. ఈ ఆత్మీయ విందులో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ విందులో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా, కుటుంబాల మధ్య స్నేహబంధాన్ని బలపరిచేలా, స్నేహంసహకారంసాన్నిహిత్యానికి ప్రతీకగా నిలిచిన ఈ విందు సమావేశం మాకు మరింత ప్రోత్సాహం ఇచ్చిందని, నాయకత్వం అంటే కేవలం సభలు, సమావేశాలు మాత్రమే కాదు, మనుషుల మధ్య బంధం, అనుబంధాలను పెంచే మనసు కూడా అని, అలాంటి ఆత్మీయతను చూపించిన మంత్రి నారా లోకేష్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ద

## కలెక్టర్ ఓ.ఆనంద్ గారిని కలిసిన నూతన ఐసిడిఎస్ పిడి ఎం.శ్రీదేవి



**అంకుశం న్యూస్ అనంతపురం ఫిబ్రవరి 26:** అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో గురువారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ గారిని నూతన ఐసిడిఎస్ పిడి ఎం.శ్రీదేవి మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు.

## పార్టీలకతీతంగా ప్రజా సమస్యల పరిష్కారం

**–టీడీపీ మండల ఇంచార్జి ధర్మవరపు మురళీ**



**రాప్తాడు, అంకుశం న్యూస్ ఫిబ్రవరి 26:** మండలంలో పార్టీలకతీతంగా ఎమ్మెల్యే పరిటాల ఆదేశాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని టీడీపీ మండల ఇంచార్జి ధర్మవరపు మురళీ అన్నారు. పుల్లలరేవు గ్రామంలో గురువారం పుల్లలరేవు గ్రామంలో రూ.50 లక్షలతో సిసి రోడ్లు, రూ. 7 లక్షలతో సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి ఆర్.డబ్ల్యూ.ఎస్ జెఈ కిశోర్, డిప్యూటీ ఎంపీడీఓలు అచ్యుత్ బాబు, అశోక్ బాబు, కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శీనాతో కలిసి భూమి పూజ చేశారు. మురళీ మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేస్తున్న ఏకైక పార్టీ టీడీపీ అన్నారు. గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుమన్నామన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సాయినాథ్ నాయుడు, నాయకులు మార్నం కిష్ట, అక్కులప్ప, గోపాల్, రవికృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్లు విజయ్, తలారి శివ, మొండి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

**– ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి అన్నారు**



**అంకుశం న్యూస్ ప్రకాశం ఫిబ్రవరి 26:** మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలంలోని పలు పాఠశాలలకు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటాలు అందించామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తెలిపారు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి భారతరత్న ఇవ్వాలని కోరుతూ 179వ వర్ధంతి పురస్కరించుకొని చిత్రపటాలిస్తున్నామన్నారు అనంతరం బి యస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆయన చేసిన దేశం కోసం చేసిన యుద్ధమే ఆయనకు ఈ కీర్తి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిరస్మరణీయుడని గుర్తింపు తెచ్చిందని తెలిపారు స్వాతంత్రోద్యమానికి 10 సంవత్సరాలు ముందే ఆంగ్లేయుల మీద యుద్ధం చేసినటువంటి గొప్ప కీర్తివంతుడని ధైర్యవంతుడని కొనియాడారు అలాగే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కూడా నరసింహారెడ్డి చరిత్ర తెలిపి ఆదర్శవంతంగా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ప్రతి విద్యార్థి నర్సింహారెడ్డి లాగా అన్యాయాన్ని ఎదిరించే స్థాయికి తయారు చేసే శక్తి ఒక్క గురువులకే ఉందని తెలిపారు గురుస్థానం ఉన్నతమైన స్థానంలో ఇప్పటికి ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యువాచార్య దేమా పోతులూరి గ్రంథాలయం కార్యదర్శి ఎస్ డి ఫరూక్ వాసవి జాగృతి మిత్రమండలి క్లబ్ గిద్దలూరు ప్రెసిడెంట్ శివపురం హరికృష్ణ అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళ కుటుంబంతో లోకేష్ ఆత్మీయ సమావేశం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి:** తన విధానాలతో రోజు రోజుకు రాష్ట్ర ప్రజలను ఆకర్షిస్తున్న మంత్రి నారా లోకేష్ ఇటీవల పార్లమెంట్ ల వారీగా ప్రజా ప్రతినిధులను కుటుంబ సమేతంగా కలిసి వారితో మమేకమవుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఇందులో భాగంగా మంగళవారం అమలాపురం పార్లమెంట్ పరిధి లోని ప్రజా ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తన కుటుంబ సభ్యులతో కలసి ఆత్మీయ సదస్సు లో పాల్గొన్నారు. ఉండవల్లి లోని నారా లోకేష్ నివాసంలో ఆత్మీయ సమావేశం చాలా ఆహ్లాదకర వాతావరణం లో సాగింది. ఈ కార్యక్రమంలో లోకేష్ ప్రజా ప్రతినిధులతోనూ వారి కుటుంబ సభ్యులతోనూ ఎంతో సరదాగా మాట్లాడుతూ పేరుపేరునా వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ ఎమ్మెల్యే వేగుళ్ళతోను, వేగుళ్ళ పెద్ద కుమార్తె మణిమంజరి, అల్లుడు సురేష్ కుమార్ లతో కొద్దిసేపు ముచ్చటించారు.